విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 15, డిసెంబర్ 2022

ఫ్యామిలీ ఫిజీషియన్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైయస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్‌ను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి గీత భార్గవి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఏలంజి , కొలగణ హల్లి గ్రామలలో(104)ఫ్యామిలీ ఫిజిసియన్ సర్వీసెస్ డాక్టర్ గీత భార్గవి ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలు, బిపి, దయాబెటిక్ , ఆస్తమా, వ్యాధు లకు వైద్య సేవ లు అందించారు. పోస్టికా హరం, శారీరక శ్రమ, ఆహారం మితంగా తీసుకోవాలని, పొగాకు సం బంధిత ఉత్పత్తులు వలన పక్ష వాతం, గుండే జబ్బు లు వచ్చే అవకాశం ఉంది. ప్రజలకు తెలియ జేయటం జరి గింది. హెల్త్ సూపర్వైజర్ ఉమాదేవి, ఆరో గ్య కార్యకర్త వెంకటరమణ, ఎం ఎల్ హెచ్ పి ఉపేంద్ర నాయక్, ఆశా వర్కర్లు నాగమణి పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: నకిలీ సర్టిఫికెట్లతో నారాయణ పాఠశాల ను నడుపుతున్నారని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక ఉమా నగర్ లో వున్న నారాయణ పాఠశాలకు అనుమతులు లేవని యాజమాన్యం నకిలీ పత్రాలతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు హనుమంతరాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ, మాట్లాడుతూ నారాయణ పాఠశాల అనుమతులేకున్న 8,9,10 తరగతులు నిర్వహిస్తున్నారు. ఇదేంటనీ గతంలో అడిగితే నకిలీ పత్రాలను చూపుతూ కాలయాపన చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు ఇప్పటి వరకు పాఠశాలకు వున్న అనుమతి పత్రాలను చూసి పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలో చదువుకున్న 8,9,10 విద్యార్థులను అధికారులు వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అక్కడ చదువుతున్న విద్యార్థులకు మరో పాఠశాలకు మార్చాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ ఉపాధ్యక్షులు క్రాంతి ,అక్షిత్, సిద్ధార్థ, కంబదూరు మండల కార్యదర్శి సాయి, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఓం ప్రకాష్ ,రుద్రేశ్ ,చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అరవింద్ ,దినేష్,హర్ష పాల్గొన్నారు.

అమృత్ పథకం నీటి మీటర్లు కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర- రాయదుర్గం: అమృత్ పథకం నీటి మీటర్లు కేంద్ర వెంటనే మీటర్లను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.నాగార్జున డిమాండ్ చేశారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలోని పత్రికా విలేఖర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ సంస్కరణలో 33 నగరాల్లో అమలుకు ప్రణాళిక రూపొందించి కేంద్ర ప్రభుత్వ గతంలో విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగింపు కార్యక్రమం చేపట్టారని తెలియజేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైబడి నివాసం ఉంటున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో ఇళ్ళలో నీటి మీటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అమలపరుస్తున్నారు. ఈ నిర్ణయని రాష్ట్రవ్యాప్తంగా నగరాలు పట్టణాలలో నీటి మీటర్లు అమలులోకి రానున్నాయి తెలిపారు. తాలూకా కార్యదర్శి నరసింహులు, హనుమంతు, నిరంజన్ రెడ్డి, తిప్పేస్వామి పాల్గొన్నారు.

ముఖ ద్వారం నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-గుంతకల్లు :గిరిజనుల ఆరాధ్య దైవం ఏకలవ్యుడు పేరుతో ముఖద్వారం నిర్మాణానికి బుదవారం ఎమ్మెల్యే కుమార్తె వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. పట్టణంలోని 32 వ వార్డు ఏకలవ్య నగర్ కాలనీలో ముఖ ద్వారం నిర్మాణానికి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి నిధుల సాకారంతో నిర్మిస్తున్నట్లు అవార్డు కౌన్సిలర్లు వై.సుధాకర్, బళ్లారి నాగేష్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు రంగన్న ,విద్యారాణి, మహాలక్ష్మి ,కాలనీవాసులు వెంకటేష్ ,నాగేంద్ర, రామాంజనేయులు, రమేష్ ,అంజి, దాసప్ప ,కిష్టప్ప ,భగవంతప్పా ,మాధవ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వన్నూరు సవారి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన పెనుగొండ బాబయ్య దర్గా అనంతరం ప్రసిద్ధి చెందిన దర్గా హొన్నూరులో వన్నూరు స్వామి దర్గాకు అంత పేరు ఉంది. దర్గా వన్నూరు స్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున హిందూ, ముస్లింలు తేడా లేకుండా అందరూ ఐకమత్యంగా వన్నూరు స్వామి దేవుడి(షంషేర్) సవారి వేలాది మంది జన సమూహం మధ్య వైభవంగా ఊరేగింపు సాగింది. బొమ్మనహాల్ మండలం దర్గా వన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్నల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వన్నూరప్ప ఇంట్లో షంషేర్ సవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి ఊరేగింపుగా దర్గా కు చేరుకొని అనంతరం దర్గా హొన్నూరు గ్రామంలో పూ రవీధుల గుండా వన్నూరు స్వామి దేవుడి సవారిని ఊరేగించారు. ఊరేగింపు లో పెద్ద ఎత్తున మహిళలు వన్నూరు స్వామి సవారికి చక్కెర చదివింపులతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయదుర్గం రూరల్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

'ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-గుంతకల్లు: టిడిపి మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఏర్పాటుచేసిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని బుధవారం కసాపురం గ్రామంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ .జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కసాపురం గ్రామంలో రామ గౌని కుటుంబం ఆర్ జితేంద్ర గౌడ్, పవన్ కుమార్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ జితేందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర వస్తువులు గ్యాస్,పెట్రోల్ ,డీజిల్, ఆర్టీసీ చార్జీలు ,నీటి పన్నులు, చెత్త పనులు ఇలాంటి అనేక వాటిపై అధిక ధరలు పెంచారని అన్నారు.రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ప్రజలు గెలిపించుకోవాలని ప్రతి సమస్యకు పరిష్కారం జరుగుతుందన్నారు. అనంతరం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దర్శించుకుని అనంతరం దేవస్థానానికి వచ్చే భక్తుల నుండి లడ్డు ప్రసాదం టికెట్లు ఇతర సామాగ్రిపై అధిక ధరలు పెంచి నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం చందారు ఈ కార్యక్రమంలో కసాపురం టిడిపి సర్పంచు అభ్యర్థి రంజాన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.వెంకటేష్ ,టిడిపి నాయకులు తలారి మస్తానప్ప,మాజి ఎంపిపి ప్రతాప్ నాయుడు,ప్రసాద్ రెడ్డి,కురువ శివన్న,తలారి శివ,పులికొండ పాల్గొన్నారు.

ఆ నలుగురు సేవాసమితికి విరాళం

విశాలాంధ్ర-గుంతకల్లు : ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరును అభినందిస్తూ తమవంతుగా తిమ్మారెడ్డి బుదవారం రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని సంస్థ వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్ కు అందజేసి మరింత ఉత్సాహంగా సమాజానికి సేవ చేయాలని అభినందించారు.మంజుల వెంకటేష్ మాట్లాడుతూ ఆ నలుగురు సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఆ నలుగురు సేవా సమితి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-విడపనకల్లు: బొమ్మనహాల్ మండలం కందేపల్లి గ్రామం వైపు నుండి పాల్తూరు గ్రామము వైపుకు అక్రమంగా ఇసుక లోవస్తున్న రెండు ట్రాక్టర్లులను పాల్తూరు ఎస్సై రామచంద్రయ్య, సిబ్బంది కలిసి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు (1) మేటి ప్రభాకర్(26), తండ్రి పేరు మేటి సంగప్ప, కల్లుదేవనహళ్లి ఏ కందేపల్లి గ్రామము, బొమ్మనహాల్ మండలం, అనంతపురం జిల్లా, (2) తలారి రామకృష్ణ, కల్లుదేవనహళ్లి ఏ కందేపల్లి గ్రామం నుంచి విడపనకల్లు మండలం, పాల్తూరు గ్రామానికి దగ్గరలో, పాల్తూరు-గొవిందవాడ రోడ్డులో గల పెద్ద వంక వద్ద అరెస్ట్ చేసి, వారి పై కేసు నమోదు చేయడమైనది ఎస్సై తెలిపారు.

జాతీయస్థాయి ఖో ఖో జట్టుకు ఎంపికైన సాయిచరణ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం మోపిడి ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న సాయి చరణ్ ఈనెల 24 నుంచి 28 వరకు పశ్చిమ బెంగాల్లోనే కలకత్తాలో జరిగే జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొనడానికి ఎంపికైనట్లు ప్రభుత్వ హై స్కూల్ పిడి ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 11 వరకు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు నంద్యాల జిల్లా ఆత్మకూరులో జరిగాయని, ఈ పోటీలలో సాయి చరణ్ అత్యంత ప్రతిభ కనబరచడంతో జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. వారం రోజులు పాటు ప్రకాశం జిల్లా పంగులూరు లో నిర్వహించే కోచింగ్ క్యాంపు లో సాయి చరణ్ పాల్గొంటున్నట్లు తెలిపారు.

సాయి చరణ్ ను అభినందించిన గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది.... జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన సాయి చరణ్ ను మోపిడి ప్రభుత్వ హైస్కూల్ సిబ్బంది, గ్రామస్తులు బుధవారం పాఠశాలలో అభినందించారు. సాయి చరణ్ జాతీయ స్థాయిలో జరిగే ఖో ఖో పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు మల్లికార్జున, ప్రభాకర్, విజయ్ నాగరత్న,సువర్ణ, మీనా గ్రామ సర్పంచ్ సిద్ధప్ప, ఉప సర్పంచ్ నీలప్ప, పాఠశాల చైర్మన్ సతీష్ జగన్నాథ్ విద్యార్థులు పాల్గొని అభినందించారు.

వారి కృషి వల్లే జాతీయ స్థాయికి ఎదిగా.... తాను ఖో ఖో క్రీడకు జాతీయ స్థాయికి ఎదగడానికి సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ పుల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు భీమిరెడ్డి, కార్యదర్శి నిరంజన్ రెడ్డి, పిడి ప్రభాకర్ కృషి వల్ల తాను ఈ స్థాయికి ఎదిగినట్లు సాయి చరణ్ విలేకరులకు తెలిపారు. వారి యొక్క సహాయ సహకారాలు తాను మరువలేనన్నారు.

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

13 లక్షల విలువగల సెల్ఫోన్లు,ల్యాప్టాప్ లు,వాహనాలు స్వాదీనం

విశాలాంధ్ర-గుంతకల్లు : అంతర్రాష్ట్ర దొంగల ముఠాను చేసి అరెస్టు నేరస్తుల నుండి 77 సెల్ ఫోన్లు, ఐదు లాప్టాప్ లు, 9 మోటార్ సైకిళ్ళు మొత్తం 13 లక్షల 33 వేల వస్తువులు జి.ఆర్. పి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు బుధవారం అనంతపురం జిల్లా గుంతకల్లు సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రైల్వే కార్యాలయంలో రైల్వే ఎస్పి చౌడేశ్వరి విలేకరుల సమావేశంలో పట్టుబడిన వస్తువులను, నిందితులను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ చౌడేశ్వరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో, తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రదేశాల్లో సెల్ ఫోన్లు, లాప్టాప్ లు ,మోటార్ సైకిల్ దొంగలించిన ఇద్దరు నేరస్తులను కర్నూలు ఐ. ఆర్. పి .సీఐ అశోక్ కుమార్, ఎస్సై సురేష్ బాబు వారి సిబ్బంది హెచ్ సి .రాముడు, పిసి. గఫూర్ బాషా, పిసి. రామగోపాల్ ,పిసి రహమత్ భాష, పిసి నరేంద్రలు పట్టుకున్నట్లు తెలిపారు. నంద్యాల టౌన్ కు చెందిన గొల్ల సంతోష్ ప్రస్తుతం హైదరాబాదులో నివసిస్తున్నాడు, ప్రకాశం జిల్లాకు చెందిన బత్తుల రామకృష్ణ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నంద్యాలలో దాచి ఉంచిన 77 సెల్ ఫోన్లు, ఐదు లాప్టాప్ లు, 9 మోటార్ సైకిళ్ళు మొత్తం విలువ రూ.13 లక్షల 33 వేల విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నిందితులను చేదించి పట్టుకున్న పోలీస్ సిబ్బందిని గుంతకల్లు జి.ఆర్.పి ఎస్పీ చౌడేశ్వరి అభినందించారు.ఈ సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

భారత రక్షణ శాఖకు అనంత మెడికల్ కళాశాల విరాళం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మైరెడ్డి నీరజ అధ్వర్యంలో జాతీయ సేవా పథకం సెల్ఫ్ ఫైనాన్స్ యూనిట్ సమన్వయంతో ,కులమతాల ఘర్షణల వల్ల గాని, టెర్రరిస్టులు దాడుల వల్ల గాని తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన అనాథ బాలబాలికల వసతి భోజన వైద్య విద్య సదుపాయాల కొరకై వారిని సంరక్షిస్తున్న భారతదేశ రక్షణ శాఖ స్వయం ప్రతిపత్తి సంస్థ నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని కు వైద్య విద్యార్థులు వారితో సహా, డాక్టర్లు, వైద్య ఉపాధ్యాయులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు, స్టాఫ్ నర్సులు, నర్సింగ్ పారామెడికల్ వైద్య విద్యార్థిని విద్యార్థులు అందరికీ కులమత సామరస్యాల పై అవగాహన కల్పించి అనాథ బాలబాలికలకు 2,03,553 (రెండు లక్షల మూడువేల ఐదువందల యాభై మూడు రూపాయలు) కలెక్ట్ చేసి ఎన్ ఎఫ్ సి హెచ్ సంస్థకు ఆర్టిజిఎస్ ద్వారా డబ్బులు పంపించడం జరిగింది అన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ఆదిరెడ్డి పరదేశి నాయుడు మాట్లాడుతూ ఇంతవరకు ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ మేడం అధ్వర్యంలో ఇంత పెద్ద మొత్తంలో డొనేషన్ అందించిన అతి ఉత్తమ విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ, వైద్య అధ్యాపకులు, మెడికోల పాత్ర ఎంతగానో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ వేముల సరోజ, డాక్టర్ బసిరెడ్డి ప్రవీణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ పునర్జీవన్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ షహజీర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, 2022 బ్యాచ్ వైద్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 19వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అధికారులకు తెలియజేసిన ఇప్పటి వరకు స్పందించలేదన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాడు- నేడు పనుల కోసం పాఠశాల పక్కన పెద్ద గుంతలు తవ్వించి,మధ్యలో పనులు వదిలేసి వెళ్ళిపోయారన్నారు.పాఠశాల నిర్మాణ పనులు పూర్తి అయిన కాంట్రాక్టర్ తన సొంత లాభాల కోసం మిగిలిపోయిన పనులను వదిలేసి వెళ్ళిపోయారన్నారు.గత రెండు మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తుండగా వర్షపు నీరు అన్ని గుంతలోకి వెళ్లి పక్కనే ఉన్న పాఠశాలకు వెళ్లడానికి,విద్యార్థులు ఆడుకోవాల్సిన క్రీడా మైదానంలో పాఠశాల గదులు ముందు వర్షపు నీరు గుంతలలో చేరుకొని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యను పరిష్కరించకపోతే విద్యార్థులను వారి తల్లిదండ్రులు కలుపుకొని రోడ్డెక్కి పెద్ద ఎత్తున రాస్తారోకో కూడా చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ బ్రహ్మయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విడపనకల్ మండల అధ్యక్షుడు శాంత రాజు, నాయకులు లింగేశ్వర్, సురేంద్ర,మహేష్,పురుషోత్తం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని వివిధ గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీలు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు, భూమి లేని నిరుపేదలకు మూడెకరాలు భూమిని ఎనిమిదవ విడత భూ పంపిణీలో మంజూరు చేయించాలని బుధవారం బొమ్మనహాల్ మండలం ఎస్సీ, ఎస్టీ ప్రజా సమైక్య మండల అధ్యక్షులు రాజేంద్ర ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ప్రజా సమైక్య వ్యవస్థాపకులు మద్దెల చెరువు మల్లి పార్లమెంట్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి లు బొమ్మనహాల్ ఎంపీడీవో షకీలా బేగం, తాహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి ప్రక్కన ఉన్న బొమ్మనహాల్ మండలంలోని ఎస్సీ, ఎస్టీలు అనేక విధాలుగా వెనుకబడి ఉన్నారని, అగ్రవర్ణాల చెందిన భూములను కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటూ జీవన సాగిస్తున్నారని, ప్రభుత్వ పెద్దలు ఎస్సీ, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంకు కి వాడుకుంటున్నారు తప్ప వారి అభివృద్ధికి ఎటువంటి తోడ్పాటు అందివ్వడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు కళ్ళు తెరిచి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయించి కుటుంబానికి మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాది లింగప్ప, రామాంజనేయులు, లింగప్ప, ప్రభాకర్, విజయ్, లక్ష్మన్న, బీరప్ప, వన్నూరు స్వామి పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడమే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-రాప్తాడు: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చడమే సీఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. రాప్తాడు గ్రామపంచాయతీ లోని గంగలకుంట గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నరేళ్లలో లబ్ధి పొందిన పత్రాలను పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ గంగులకుంట చెరువుకు నీళ్లు ఇస్తామని రెండు ఎన్నికల ప్రచారాల్లో చెప్పిన మాజీ మంత్రి పరిటాల సునీత ఆ హామీని అటకెక్కించి ప్రజలను మోసం చేశారన్నారు. ఎంపిడిఓ సల్మాన్, కన్వీనర్ జూటూరు శేఖర్ యూత్ కన్వీనర్ చిట్టి రెడ్డి సత్తిరెడ్డి, అధికారులు, జెడ్పిటిసిలు, వైసీపీలు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యతో ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: పాలిటెక్నిక్ విద్యను ఎంచుకొని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని విద్యను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొంది రాష్ట్ర మరియు దేశ పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె ప్రతి విద్యార్థికి పేరుపేరునా లేఖ రాసినట్లు ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కే. అశ్రాఫ్అలీ తెలిపారు. కమిషనర్ రాసిన లేఖను బుధవారం పాఠశాలలో విద్యార్థులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. త్రిబుల్ ఈ శాఖాధిపతి సురేష్ బాబు, అధ్యాపకులు పి చంద్రం బాబు, జి సురేష్, జి రాజేష్, కుమార్ బి చంద్రమోహన్ అనిల్ చైతన్య కుమార్ రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపక బృందం జి రాజేష్,రామానాయుడు చిరంజీవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో అన్నదానం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: గతంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ స్ఫూర్తితో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి మారుతి చౌదరి ఆధ్వర్యంలో ఉచిత భోజనానికి శ్రీకారం చుట్టారు. బుధవారం నాటికి 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాల చేసుకున్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కేంద్రంలో హాస్పిటల్ దగ్గర వివిధ ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చే పేద ప్రజలకు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా ఆకలి తీరుస్తున్న సందర్భంగా కార్యకర్తలు అభినందనలతో ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి ప్రజలకు స్వయంగా అన్నదానం చేపట్టారు. అనంతరం కుందుర్పి మండలం యువకులు బోయ రమేష్, బోయ రఘు, వైయస్సార్సీపి పార్టీని విడి తెలుగుదేశం పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే ఉన్నం కండువా వేసి ఆహ్వానించారు.

నిరంతర విద్యాభ్యాసన భవితకు పునాది

విశాలాంధ్ర- జె ఎన్ టి యు ఏ: నిరంతర విద్యాభ్యాసన భవితకు పునాది అని ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్దన్ పేర్కొన్నారు. బుధవారం ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్ ఇంట్రాక్షన్ సదస్సు ను ఉపకులపతి డి.ఎస్.పి అనంతపురం ఎ. శ్రీనివాసులు జ్యోతి ప్రచురణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో ఇంజనీరింగ్ చదివే సమయం చాలా విలువైనదని, ఎప్పటికప్పుడు కొత్త విషయాల మీద పరిశోధనలు చేస్తూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఒంటరిగా చదుకోవడం కంటే బృందంగా చదవడం వలన విజ్ఞానం పెరుగుతుందని, సరికొత్త టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోవాలని, సేవాగుణం కూడా కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ.. క్రమశిక్షణ, స్నేహ సంపద, పరిశోదాత్మక విద్యపై దృష్టి సారించాలన్నారు. ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి. సుజాత, ఆచార్య ఇ. కేశవ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. భవాని , ప్రోగ్రాం స్టూడెంట్ కోఆర్డినేటర్ , స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి జోజిరెడ్డి , విభాగాధిపతులు ఆచార్య యన్. విశాలి , డాక్టర్ డి. విష్ణు వర్ధన్ , డాక్టర్ శైలా కుమారి , డాక్టర్ దిలీప్ కుమార్ , డాక్టర్ ఓం ప్రకాశ్ , డాక్టర్ అరుణ , డాక్టర్ శారద , డాక్టర్ మంజుల , పిఆర్ఓ రామశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శ రైతుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం నేరమెట్ల గ్రామని చెందిన సేంద్రియ వ్యవసాయం చేసిన ఆదర్శ రైతు గోపాల్ రెడ్డి ని జై కిషన్ ఫౌండేషన్ బృందం బుధవారం తన పొలంలోనే ఘనంగా సన్మానించారు. తనకున్న రెండు ఎకరాల భూమిలో సేంద్రియ మందులతోనే సాగు చేసి మిరప పొలానికి కేవలం పది సార్లు మందులు ,13 వేల రూపాయలు ఖర్చు మాత్రమే పెట్టుబడి పెట్టి సాటి రైతులకు ఆదర్శంగా నిలిచారని జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు తెలిపారు. మిరప పంటను పరిశీలించి మందులు వివరాలు ఖర్చులు, పంట సాగు విధానాలు తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ బృందం సభ్యులు సురేంద్ర, దాదావలి, రమేష్ పా ల్గొన్నారు.

పారిశుద్ధ్యం పై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని అంబేద్కర్ నగర్ సచివాలయంలో బుధవారము పారిశుద్ధ్యం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఒక్కరూ హోం కంపోస్ట్, తడి, పొడి, హానికర చెత్త వేరు చేయాలని ప్రజలకు సూచించారు. క్లాప్-క్లీన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఉద్దేశ్యము ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో చెత్త వెయ్య కుండా మున్సి పాలిటీ వాహనాలు వచ్చిన ప్పుడు చెత్తను అందజేయాలన్నారు. పట్టణాన్ని పరిశుభ్రం గా ఉంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు వార్డు సచివాలయ సిబ్బంది, వార్డ్ వాలంటీర్, మెప్మా ఆర్.పి లకు తెలియజేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి చెత్తను వేరు చేసే విధానాన్ని చూసి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 15, డిసెంబర్ 2022

సున్నంపల్లి బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి

విశాలాంధ్ర-ఓబుల దేవర చెరువు: మండల పరిధిలోని సున్నంపల్లి వద్ద ఉన్న బ్రిడ్జ్ నిర్మాణం పనులు శాశ్వతంగా ఉండేలా నిర్మించాలని సిపిఐ పార్టీ పుట్టపర్తి నియోజక వర్గం కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ సున్నంపల్లి వద్ద ఉన్న బ్రిడ్జి తెగిపోయి దాదాపు నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటివరకు పాలకులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. బుధవారం సిపిఐ పార్టీ నాయకులు వంతెన వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతము తాత్కాలికంగా చేపట్టిన వంతెన వర్షాలు అధికమైతే తెగిపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ కారణంగా పెద్దగుట్లపల్లి, మలకవారిపల్లి, సున్నంపల్లి తదితర గ్రామాల ప్రజలు గత మూడు నెలల నుంచి మండల కేంద్రమైన ఓబుల దేవర చెరువు, కదిరి తదితర పట్టణాలకు వెళ్లలేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతము నిర్మాణం చేపట్టిన వంతెన కూడా వర్షాలకు తెగిపోయే సూచనలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి ఆ బ్రిడ్జి ను శాశ్వతంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్, సిపిఐ నాయకులు వెంకటరమణ, నరసింహులు, రామాంజనేయులు, కృష్ణారెడ్డి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షులు రత్నాబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలకు ఇసుక కొరత రానివ్వకండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు ఇసుక కొరత రాకుండా అవసరమైన చర్యలు

తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఇందులో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత ప్రకారం నాడు నేడు, గృహ నిర్మాణ పనులకు ఇసుక సరఫరా చేయాలని కొరత రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఒక పద్ధతి ప్రకారం ఇసుక సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకొని పనులు వేగవంతంగా జరగాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ఇసుక సిద్ధంగా ఉంచాలని కమిషనర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని హిందూపురం మండలం తూముకుంట గ్రామం వద్ద పెన్నా నదిలో 3.590 హెక్టార్లలో ఓపెన్ ఇసుక రిచ్ కు, పరిగి గ్రామం వద్ద సర్వే నెంబర్ 566 లో 2.6 హెక్టార్లలో ఓపెన్ రౌండ్ రిచ్ కు కోడిగిన హళ్లి గ్రామం వద్ద సర్వేనెంబర్ 2 లో 3.9 హెక్టార్లలో ఒకరిచ్ ఏర్పాటుకు కమిటీ సమావేశంలో అనుమతులు జారీ చేసింది. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రామకృష్ణ ప్రసాద్, మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ పాపారావు, జిల్లా డివిఓ విజయ్ కుమార్, పర్యావరణ ఇంజనీరు శంకర రావు, ఐబి డివిజన్ ఇ ఇ ప్రతాప్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఇ రషీద్ ఖాన్, భూగర్భ జల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివశంకర్, జేపీ కంపెనీ ప్రతినిధి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్, క్లీన్ ఆంధ్ర ప్రదేశ్

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని 11వ వార్డు మోడల్ కాలనీ లో వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన స్వచ్ భారత్, క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016 సంవత్సరంలో నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మన ఆంధ్రప్రదేశ్లో క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ద్వారా వేల కోట్లు ఖర్చుపెట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం, ప్రతి ఒక్కరికి సుచి శుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించాయన్నారు. ఈ సందర్భంగా మనం కూడా వారికి సహకరించి చెత్తను మనమే సెగ్రిగేట్ చేసి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకరపు వ్యర్థాలను వేరువేరుగా విడదీసి చెత్త సేకరణ వాహనంలో వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, సి ఓ వరలక్ష్మి,పదకొండవ వార్డు సచివాలయం సానిటరీ సెక్రటరీ రమేష్, ఏఎన్ఎం ఎర్రమ్మ తోపాటు వార్డు వాలంటీర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: వైసీపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని దోచేస్తున్నారని అభివృద్ధి బాటను మరిచారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం టిడిపి నాయకులు ఐదవ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేటి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు నాయకులకు వివరించారు. నిత్యావసర ధరలు పెరగడం ,పెట్రోల్ ధరలు పెరగడంతో ప్రజల జీవన ప్రమాణం ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని, నేడు రాష్ట్రంలో వైసిపి పాలన దౌర్జన్యాలతో పాలన కొనసాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వానికి అధిక మెజార్టీని ప్రజలు ఇవ్వనున్నారని తెలిపారు. కమతం కాటమయ్య, పరిశీ సుధాకర్, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, బేబీ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి స్టేషన్ పనితీరు గురించి తెలుసుకున్నారు.ముదిగుబ్బ సర్కిల్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు,ఎస్సై హేమంత్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

17న విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఈనెల 17వ తేదీ స్థానిక ఎన్జీవోంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చలపతి,నర్సిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు లక్ష్మయ్య, ప్రభాకర్ ,వెంకటరామిరెడ్డి, చెన్నారెడ్డి,నరసింహులు,శ్రీరాంరెడ్డి,కుల్లాయప్పలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్య అతిథులుగా ఆర్డీవో తిప్పే నాయక్,ఏ టి ఓ పద్మనాభం,ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సురేష్ కుమార్,విశ్రాంత డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్,ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఉరుకుందప్ప,డాక్టర్ నరసింహులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు.అందరూ జయప్రదం చేయాలని కోరారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: వివిధ సమస్యల కోసం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే దరఖాస్తులను తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలని పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ తెలిపారు బుధవారం తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోకుండా వారికి సేవలందించాలన్నారు. అర్హులైన వారికి మాత్రమే భూ పంపిణీకి ఎంపిక చేయాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి ఇంటి పట్టాలు అందించాలన్నారు. అనంతరం ధర్మవరం రోడ్డులో ల్యాండ్ కన్వర్షన్ కి దరఖాస్తు చేసుకోగా ఆ స్థలాన్ని పరిశీలించారు. తాహసిల్దార్ రామాంజనేయరెడ్డి డిప్యూటీ తాసిల్దార్ వెంకటరెడ్డి వీఆర్వో వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇల్లు లేని నిరుపేదలు పట్టణంలో ఉండరాదని లక్ష్యంలోనే స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విశేష కృషి చేయడం జరుగుతుందని మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్ తెలిపారు. బుధవారం 42 మందికి తన వార్డులో పార్టీలకు అతీతంగా ఇంటి పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు.90 రోజుల కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పార్టీలకు అతీతంగా పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ కార్యదర్శి అబ్దుల్ వలీ, వీఆర్వో నాగలక్ష్మి ,డిజిటల్ అసిస్టెంట్ పుష్ప తో పాటు వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు యువకుడి మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీలోని జాతీయ రహదారి 44 కొత్తచెరువు వెళ్లే దారిలో బుధవారం సాయంత్రం ఉత్తర్ ప్రదేశ్ చెందిన భూపేంద్ర సింగ్ (28) గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఇతను ఉత్తరప్రదేశ్ నుండి కియా అనుబంధ సంస్థలలో కూలి పనులు చేసుకోవడానికి పెనుకొండకు విచ్చేసినట్లు వారి మిత్రులు తెలిపారు. ఇతని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ వద్ద కెఏ01ఎంఎఫ్8381 కారు బెంగళూరు నుండి వస్తూ డివైడర్ను ఢీకొని కుడి వైపు రహదారిలోకి చొచ్చుకు పోయి పెను ప్రమాదం నుండి బయటపడింది. వివరాలు బెంగళూరు వైపు నుండి కారు అతి వేగంగా మంత్రాలయ రాఘవేంద్ర స్వామి దైవ దర్శనానికి వస్తూ చెక్ పోస్ట్ వద్ద డివైడర్ను ఢీకొని అదుపుతప్పి ప్రక్కన ఉన్న రహదారిలోకి చొచ్చుకొని పోయి సేఫ్టీ వాల్ కు ఢీకొని ఆగిపోయింది. అందులో 5 మంది ఉండగా శ్వేత స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు లైన ఏఐటీయూసీ ఆటో యూనియన్(సిపిఐ మండల కార్యదర్శి) బాలచంద్ర సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ ఆమెను ఆటోలో బాగేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆయన మాట్లాడుతూ విలేజ్ లిమిట్ రాగానే వాహనాలు స్పీడ్ తగ్గించే విధంగా బోర్డ్ పెట్టాల్సి ఉందన్నారు. అలాగే యూటర్న్ ప్రదేశాలలో తప్పనిసరిగా సిగ్నల్ బోర్డ్స్ ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

ఆయన సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధికి కదిరి మంగళం నాగయ్య చేసిన సేవలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కె. జయరాం తెలిపారు. ఆయన వర్ధంతి వేడుకలను బుధవారం కొత్త చెరువులో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అంబేద్కర్ చైతన్య రథానికి అధ్యక్షత వహించారు. అలాగే మొట్టమొదటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ కమిషన్ సభ్యులుగా కొనసాగి వారి సమస్యల పరిష్కారం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఆయన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, పాల్ జయకుమార్, భాస్కర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిన లేపాక్షి దేవాలయం

విశాలాంధ్ర-లేపాక్షి : శిల్పకళా వైభవంతో నిత్యం సాంప్రదాయ సంస్కృతికి నిలువెత్తు చరిత్ర పుటల్లో నిలిచిన లేపాక్షి దేవాలయానికి యునెస్కో రావాలి శిల్పకళ అద్భుతం కనువిందు చేయాలని వీరభద్రాలయ సముదాయానికి యునెస్కో గుర్తింపు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఏపీపీడీసీ పూర్వ అధ్యక్షులు శ్రీ చెన్నూరి ఆంజనేయ రెడ్డి విజ్ఞప్తి చేశారు. లేపాక్షి వీరభద్ర ఆలయ వైభవం-యునెస్కో గుర్తింపు అనే అంశంపై లేపాక్షి ఆర్ జి హెచ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జాతీయ సదస్సులు ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సదస్సుకు మైనా స్వామి అధ్యక్షత వహించగా కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కో కొండ విజయబాబు, సహాయసంచాకులు ఇండియా టూరిజం సివి శంకర్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ డైరెక్టర్ వసంత కవిత ప్రొఫెసర్ నరసింహన్ ఎన్ వి శ్రీనివాస్, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ లేపాక్షి ఆలయ చరిత్రను ప్రపంచం నలు దిశల వ్యాపింప చేయదానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లేపాక్షి ఆలయ చరిత్రపై తెలిపే శాసనాలను కాపాడాలని, లేపాక్షి ఆలయంలో తైల వర్ణ చిత్రాల విశిష్టతను ప్రపంచం నలుమూలల తెలిపే బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఇండియా టూరిజం సహాయ సంచాలకులు శంకర రెడ్డి,

మాట్లాడుతూ లేపాక్షి ఆలయాన్ని పర్యాటకంగా అన్ని హంగులను కల్పించి భారత దేశంలో ప్రత్యేక గుర్తింపు తీసుకో రావాలని, విదేశీ పర్యాటకలను కూడా లేపాక్షి కి వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని దానికి ప్రభుత్వం పర్యాటకశాఖ ద్వారా లేపాక్షిని మరింత అభివృద్ధి చేస్తే చిత్రకళలు, శిల్పకళలు ,గురించి రాబోవు తరాలకు అందించవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు యక్షగానం నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఆలయానికి సంబంధించిన అభివృద్ధి యునెస్కో శాశ్వత గుర్తింపునకు ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులు ,ఎస్ వి యూనివర్సిటీతిరుపతి విద్యార్థులు ,బాలాజీ డిగ్రీ కళాశాల విద్యార్థులు, లేపాక్షి ప్రముఖులు , తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం కొత్తకోట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా బడే షా వలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.మాజీ ఎమ్మెల్యే యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్తో కలిసి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బుక్లెట్లు పంపిణీ చేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పిటిసి హనుమంతు, మండల అగ్రి అడ్వైజరి చైర్మన్ భీమరెడ్డి,

కరణం భీమరెడ్డి, మాజీ జెడ్పిటిసి సింగడి తిప్పయ్య, భరత్ రెడ్డి, విడపనకల్లు పిఏసిఎస్ చైర్మన్ శ్రీరాములు, ఎంపిటిసి తిమ్మరాజు యాదవ్, సుధాకర్ రెడ్డి, ఎంఎల్ఓ కుల్లాయి స్వామి,నాయకులు హనుమంతు యాదవ్, సింగాడి ధనరాజ్, రాజశేఖర్, ఉమాసంకర్,సంజప్ప, చిట్టిబాబు, రాఘవేంద్ర, వలి, ఖాదర్, జీలాన్,సాలర్,చిన్న ఆనంద,డీలర్ సురేష్,డీలర్ తిప్పయ్య,కేంగురి ఎర్రిస్వామి వైయస్ఆర్ సీపీ నాయకులు, అధికారులు,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి అసమర్థపాలనను తరిమికొడదాం

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్రంలో అవినీతి అసమర్థ వైసిపి పాలనను తరిమి కొడదామని మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు.బుధవారం మండలంలోని చెర్లోపల్లి హునిసేకుంట గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు ర్యాలీగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రిటైర్డ్ ఏఈ తెదేపా నాయకుడు మల్లికార్జున,మండల తెదేపా అధ్యక్షుడు దాసిరెడ్డి, తెదేపా మండల కార్యదర్శి జి.కె ఈరన్న, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ సిద్దగంగప్ప, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గురుమూర్తి, మాజీ జెడ్పిటిసి సన్నతిమప్ప, తెదేపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, తెదేపా మండల తెలుగు యూత్ అధ్యక్షుడు భరత్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, గుడ్డగుడికి పంచాయితీ అధ్యక్షుడు దాసప్ప,పాల్యం నాగరాజు, రామకృష్ణ,తూబినకుంట దాసప్ప,నాగేంద్ర,నారాయణప్ప,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ఏడు ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఆటోను ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు సెబ్ పోలీస్ స్టేషన్లో వాహన వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు రూరల్ ఎస్సై ప్రదీప్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ వాహనంలో పాల్గొనేవారు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ముందుగా వారి యొక్క పేరు చిరునామా నమోదు చేసుకోవాలని తెలిపారు.వేలం పాటలో పాల్గొనేవారు ఎంట్రీ పాస్ తీసుకోవాలని తెలిపారు. వేలం పాటలో వాహనం కొన్నవారు మొత్తం వాహనం యొక్క నగదు తో పాటు జీఎస్టీ కూడా చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొన వచ్చునని తెలిపారు.

ప్రజల ఆరోగ్యమే ముఖ్యం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల ప్రజల ఆరోగ్యమే పరమవాదిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవ లో భాగంగా చిలమత్తూరు పట్టణంలోని బీసీ కాలనీలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి జీవన విధానంలో మెరుగులు దిద్దాలనేటువంటి సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఇప్పటికే లక్షలాది రూపాయలు వెచ్చించి కరోనా సమయంలో కూడా నిరుపేదలకు ఉచితంగా మందులను అందించి ఆదుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు.అదే తరహాలో ప్రజల ఆరోగ్యమే పరమవాది అనే నినాదంతో హిందూపురం నియోజకవర్గం మండలంలోని గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు నందమూరి బాలకృష్ణ శ్రీకారం చుట్టారు. ఇందులో ప్రతి రోగికి గుండె సంబంధించిన వ్యాధులతో పాటు మిగిలిన వ్యాధులకు సంబంధించిన రక్త పరీక్షలు మరియు ఉచితంగా మందులు అందించనున్నారు.యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు,మైనార్టీ నాయకులు,మాజీ సర్పంచ్లు,తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, ఐటిడిపి,రైతు సంఘం,వాణిజ్య విభాగం, నాయకులు మాజీ ఎంపీటీసీలు,మాజీ డీలర్లు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నె కొత్తపల్లి మండలం కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఏరిస్ అగ్రో కంపెనీకి చెందిన రవ అగ్రీ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం నందు చెన్నకేశవ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామికి అభిషేకం చేయడం జరిగింది. అలాగే సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు శివస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంజరిగింది.ఏరీస్డీలర్ కృష్ణారెడ్డి,హనుమంత రెడ్డి, పురుషోత్తం వారి కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

మా జీతాలు చెల్లించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: విద్యుత్ శాఖలో దాము విద్యుత్ మీటర్స్ గా గత నాలుగు నెలలుగా విధులు కొనసాగిస్తున్నామని,మాకు ఇంతవరకు సబ్ కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వడం లేదన్న సమాచారంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి,విద్యుత్ ఏ ఏ ఓ విద్యుత్ పత్రాన్ని అందజేశారు. వారు విలేకరులతో బుధవారం మాట్లాడుతూ కాంట్రాక్టర్ మా జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని, మా కుటుంబం ఈ జీతాలతోనే ఆధారపడి ఉందని బాధను వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని డివిజన్లో ఎలా ఇస్తున్నారో అలాగనే మీకు కూడా వేతనం తప్పక ఇప్పిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, దస్తగిరి, ఆదర్శ కుమార్ ,శివానంద, కొండయ్య, బాలశివ, రామాంజనేయులు, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-నల్లచేరువు రురల్: మండల పరిధిలోని గాజేఖాన్ పల్లి లో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన జల్లోళ్ల సుధాకర్ కుటుంబానికి కదిరి టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కందికుంట వెంకట ప్రసాద్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తంను మృతుని కుటుంబ సబ్యులకు కన్వీనర్ రాజశేఖర్ బాబు, మాజీ ఎంపీపీ మాబుసాబ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఎద్దుల అంజినప్ప చేతులు మీదుగా వారికి అందించారు. అన్ని వేళలా పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా నిచ్చారు. ఆదెప్ప, వేమయ్య, వెంకట కృష్ణా, సీన, గంగులప్ప, వడ్డేర్ల సంగం మండల అధ్యక్షుడు నరసింహులు, శివన్న తదితరులు పాల్గొన్నారు.

చిత్రావతి నదిలో గుర్తు తెలియని శవం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీ ప్రాంతంలో గల చిత్రావతి నది ప్రాంతంలో గల నీటిలో గుర్తుతెలియని మగ శవం ను పోలీసులు గుర్తించారు. అయితే మగ శవం కుళ్ళి ఉండడంతో ఎప్పుడు పడి ఉంటాడనేది తెలియ రాలేదు, దీంతో మృతదేహాన్ని వెలికి తీసి సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.

'ఇదేం ఖర్మ' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని బాలాజీ కళ్యాణమండపం లో బుధవారము టిడిపి నాయకులు ముదిగుబ్బ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.మండలం నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ రాష్ట్రస్థాయి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండలంలో గురువారం నుంచి జరగబోయే ఈ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.మండల పరిధిలోని నల్ల చెర్లోపల్లి, జొన్నల కొత్తపల్లి, ముదిగుబ్బ, మలక వేముల,మల్లేపల్లి,కొండగట్టుపల్లి,పంచాయతీలలో గురువారం నుంచి నిర్వహించే కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్,కనుమ చంద్ర,జాస్తి హరికృష్ణ,వినోద్ బాబు, కృష్ణ మూర్తి, మహబూబ్ పీరా,సూర్య శేఖర్,త్రిలోక్,చల్లారంగయ్య, సాంబశివారెడ్డి, గద్దం మోహన్,చికెన్ తిరుపాలు,నారాయణస్వామి రాధమ్మ, శేఖర,చంద్ర,గంగాధర ఐటీడీపీ,తెలుగు యువత,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం చూపండి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని జగనన్న కాలనీలలో దేవాలయాల నిర్మాణాలకు ప్రభుత్వం ద్వారా స్థలం చూపాలని భారతీయ జనతా పార్టీ నాయకులు బుధవారం పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి శేఖర్ కు వినతి పత్రం సమర్పించారు. గోరంట్ల పంచాయతీలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న జగనన్న కాలనీలు అయిన జీనవాండ్లపల్లిలో 15 సెంట్లు మరియు మల్లాపల్లి కాలనీలో 10 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని దేవాలయ నిర్మాణానికి కేటాయించాలన్నారు. రెండు కాలనీలోనూ ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి దేవాలయ నిర్మాణానికి అవసరమైన అన్ని విధాలసహాయసహకారాలు అందించాలని గోరంట్ల మండల తాహసిల్దార్ ని కకోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, చిట్టా ఖగేంద్ర, వెంకటాచలం, లక్ష్మీ గౌడ్, లక్ష్మీనరసు, వానవోలు బాలకృష్ణ, నరేష్, కచర్ల హరీష్, అచ్చు వెంకటేష్, కుర్ర ఆంజనేయులు, భజంత్రి నాగరాజ్, పీవీ నరసింహులు, డిఎన్ నాగరాజు, నున్న అరుణ్ మరియు మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు వాహనదారులు పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని వాహనదారులందరూ కూడా ట్రాఫిక్ నియమాలను పాటించాలని ట్రాఫిక్ సిఐ వశీర్ భాష బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ అతివేగం అమిత ప్రమాదమని, వాహనాలను ఓవర్ టేక్ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సరైన దిశలో ట్రాఫిక్ నియమాలు పాటించితే సుఖవంతమైన ప్రయాణం లభిస్తుందన్నారు. తప్పనిసరిగా సీటు బెల్టు, హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. వాహనాల తనిఖీలో వాహనానికి సంబంధించిన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా చూపించాలని తెలిపారు. లేనియెడల జరిమానా విధించబడునని తెలిపారు తెలిపారు. మైనర్ బాల బాలికలకు ద్విచక్ర వాహనాలు గాని ఫోర్ వీలర్స్ గాని డ్రైవింగ్ కు ఇవ్వరాదని, అలా ఇస్తే తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత అవుతుందని తెలిపారు. సుఖవంతమైన ప్రయాణానికి ట్రాఫిక్ నియమ నిబంధనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కావున వాహనదారులు ప్రతి సూచన అమలు పరచాలని వారు కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కొత్తపల్లి సమీపన మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో ఓ యువకుడు మృతి చెందినట్లు రామగిరి పోలీసులు తెలిపారు. ధర్మవరం నకు చెందిన విజయ్ (27) తన అత్తగారి ఊరైన రామగిరి మండలం గాదికుంట నుండి మంగళవారం రాత్రి ధర్మవరం నకు బైకులో బయలుదేరాడు. ఈ క్రమంలో కొత్తపల్లి వద్ద బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో విజయ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి సమయం కావటంతో సకాలంలో ఎవరూ గుర్తించకపోవడంతో విజయ్ మృతి చెందాడు. బుధవారం ఉదయాన్నే దారి వెంట పోయే వ్యక్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. రామగిరి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తము ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య మూడు నెలల బాబు కలరు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి పోలీసులు తెలిపారు.

నకిలీ బంగారంతో మోసపోవద్దు

విశాలాంధ్ర-గోరంట్ల: తక్కువ ధరకని కొంతమంది మోసగించేందుకు నకిలీ బంగారం ని అంటగడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అలాంటి వాటికి దూరంగా ఉండాలని పెనుకొండ డి.ఎస్.పి హుస్సేన్ పీరా పేర్కొన్నారు, ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో నకిలీ బంగారం కేసును వేగవంతంగా సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో చేదించడం పట్ల డిఎస్పి అభినందించారు, అలాగే ఆయన మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 10వ తేదీన నలుగురు వ్యక్తులు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం శ్రీరామ్ నగర్ మరియు బేధంపేట గ్రామాలకు చెందిన రవి మరియు ప్రవీణ్ అను ఇద్దరు తక్కువ ధరకు బంగారం అమ్ముతామని నమ్మించి శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం లో గల జాతీయ రహదారిలోని పాలసముద్రం క్రాస్ వద్దకు పిలిపించుకొని వారికి సుమారు మూడు కిలోల నకిలీ బంగారాన్ని అసలైన బంగారమైన నమ్మించి వారిని మోసం చేసి వారి వద్ద నుండి సుమారు 15 లక్షల నగదును తీసుకొని పారిపోయారని వివరించారు, అయితే బాధితుల ఫిర్యాదు మేరకు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, అలాగే సీఐ సుబ్బరాయుడు తో పాటు ప్రత్యేక బృందం ఎస్సై బాబు హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ కానిస్టేబుల్ వెంకటేష్, రాము, ధర్మవరం క్రైమ్ కానిస్టేబుల్ షాకీర్

లు తీవ్రంగా గాలించి ముద్దాయిలైన పోమర్ చంద్రు, అలియాస్ చంద్రు నాయక్,(23), తండ్రి దాదా ఒకరిపాలెం, తాటి గుంట పల్లి పోస్ట్, వీరబల్లి మండలం వైయస్సార్ కడప జిల్లా రాయచోటి అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్, సోమర్ ఓమర్ నాయక్ (31), తండ్రి పోమర్ చిన్న వెంకటేశు , శిఖరి పాలెం గ్రామం వీరబల్లి మండలం అన్నమయ్య జిల్లా అను ఇరువురు నిందితులను బుధవారం మధ్యాహ్నం గోరంట్ల మండలంలోని కాటేపల్లి క్రాస్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి 11 లక్షల పదివేల రూపాయల నగదును మరియు నేరానికి ఉపయోగించిన ఒక బజాజ్ మోటార్ ద్విచక్ర వాహనాన్ని నకిలీ బంగారాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్ పంపినట్లు డి.ఎస్.పి వెల్లడించారు, అలాగే కేసును చేదించిన సిఐ సుబ్బరాయుడు,ఎస్సై బాబు హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, కానిస్టేబుల్ వెంకటేష్, రాము, ధర్మవరం క్రైమ్ శాకీర్ లను డిఎస్పి హుస్సేన్ పీరా అభినందించారు.